http://www.agnidharanews.com

# అగ్నిధార

సోమవారం 26 మే 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




## మల్లన్న ఆలయానికి పోటెత్తిన జనం





**అగ్నిధారన్యూస్ ఓదెల** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో స్వయంబుగా వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం ఓదెల శ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. శుక్ర,శనివారాలలో కురిసిన వర్షానికి భానుడు శాంతించడం, వాతావరణం చల్ల పడడంతో,తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిమంది భక్తులు వాహనాలలో దర్శనానికి తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతమంతా భక్త జనంతో కిక్కిరిసిపోయింది. వాహనా లకు పార్కింగ్ స్థలం లేక వాహనదారులు ఇబ్బంది పడ్డారు. వాహనాల పక్కనే భక్తు లు స్వామివారికి బోనాలు వండారు. గంగరేగు చెట్టు కింద దేవుడికి పట్నాలు చెల్లించేందుకు ఆలయ ప్రాంగణమంతా భక్తజనం,ఒగ్గు పూజారులతో కిక్కిరిసిపోయింది. అనంతరం భ్రమరాంబ సమేత శ్రీశ్రీమల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు,భక్తులు ఉచిత దర్శనంతో పాటు, స్పెషల్ దర్శనానికి గంటల తరబడి భక్తి పరవశంతో క్యూ లైన్‌లలో నిలబడి, దైవ దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామికి బోనాలు చెల్లించారు. భక్తులు తిరుగు ప్రయాణంలో పోచమ్మ తల్లి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు.

## నాలుగు మండలాలకు 212 రూ కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, కడ్తాలు, తలకొండపల్లి, మాడుగుల మండలాల్లో నేడు రూ.212 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు, ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యుల మల్లు రవి, సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరు కానున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భూమి పూజ తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో శంకుస్థాపన చేయనున్నారు. ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్. పట్టించుకోని అధికారులు రూ. 12 కోట్ల విలువైన 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ లకు భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. కలకొండపల్లి మండలం ఖానాపూర్ లో, ఆమనగల్లు మండలం సంకటోనీపల్లి గ్రామంలో, కడ్తాల్ మండలం మక్తమాదారంలో, మాడ్గుల మండలం కలకొండ గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ ల భూమి పూజ అనంతరం, ఖానాపూర్ గ్రామంలో బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకుడు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి తో కలిసిపరిశీలించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో రైతులు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ధరఖాస్తులు 1600, మంజూరైన ఇండ్లు 60

మిగిలిన వారు ఎంపిక కాకపోవడానికి కారణాలేంటి??

మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ ప్రభుత్వం హంగు,ఆర్భాటాలతో మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేలదలను కాంగ్రెస్ సర్కారు తీవ్ర అన్యాయానికి గురి చేస్తుందని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో రెండు,మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలు, ఆశావాహులు సుమారు 1600 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా కేవలం 60 మందిని మాత్రమే లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల తిరస్కరణకు గురైన లబ్ధిదారుల వివరాలు మరియు కారణాలను వెంటనే గ్రామపంచాయతీల వారిగా గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను మభ్య పెట్టేందుకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరొకసారి కొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అట్టడుగు స్థాయికి తెలంగాణ దిగజారిందని వాపోయారు.రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ,రైతు భరోసా ఊసే లేదని యాసంగిలో అందించాల్సిన రైతు భరోసా వాన కాలం వచ్చేవరకు కూడా అందకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు 2500/-,యువతులకు స్కూటీలు,కల్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసిన నిర్వాకంతో విసుగు చెందిన మిస్ ఇంగ్లాండ్ వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికగా తెలంగాణ బ్రాండ్ ను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కడారి రామకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, బీఆర్ఎస్ నాయకులు గురిగళ్ల రామచంద్రయ్య, మహమ్మద్ ఇర్షాద్, సిద్ధిగారి వెంకటేష్, జల్కం నాగార్జున, గూడెపు మహేష్, పోతగల్ల మహేష్,గురిగళ్ల కృష్ణ, భాస్కర్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఆర్యవైశ్య సంఘం సత్రం సేవలు అభినందనీయం

సీఎం సోదరులు ఏనుముల తిరుపతిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి శనివారం, కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లికార్జున ఆర్యవైశ్య సంఘసత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సత్రం డైరెక్టర్ బచ్చు రామకృష్ణ,సత్రం కార్యదర్శి బాల్స శ్రీరాములు, వెల్దండ వంగూరు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు సత్రం డైరెక్టర్లు మేడిశెట్టి సురేష్ ఉప్పు ఆంజనేయులు తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులకు ఆదివారం ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి మెమొంటోను అందజేశారు సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున ఆర్యవైశ్య సంఘం సత్రం సేవల ను మరింత విస్తృతపరచాలని సూచించి అభినందించారు.

## 26వ డివిజన్ ప్రజలు, వ్యాపారస్తులు ఎమ్మెల్యే కి సంపూర్ణ మద్దతు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** స్థానిక 26 వ డివిజన్ లో అభివృద్ధిలో భాగంగా గత కొన్ని సంవత్సరాల నుండి ప్రమాద భరితంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాన్ని నిన్న రామగుండం కార్పొరేషన్ వారు కూల్చివేయడం జరిగింది ఈ ప్రాంత ప్రజలు కోరుకున్న విధంగా అన్ని విధాలు గా రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్న అభివృద్ధి ప్రదాత రామగుండం ఎమ్మెల్యే రాజఠాకూర్ మక్కాన్సింగ్ కి కృతజ్ఞతగా ఇక్కడి వ్యాపారులు ప్రజలు సంతోషం వ్యక్తంచేసినారు. రోడ్ల అభివృద్ధికార్యక్రమంలో ఎమ్మెల్యే కిమా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని వారికి మద్దతు గా తోడుంటామని ఈ అభివృద్ధి యజ్ఞంనిరంతరంకొనసాగించాలని తెలియజేసినారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాసరి సాంబమూర్తి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వా మి, సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, రామాలయ గుడి చైర్మన్ గట్ల రమేష్,మాజీ కార్పొరేటర్ ముస్తఫా,దాసరి ఉమాదేవి, సీనియర్ నాయకులు కొప్పు ల శంకర్ లంబు సత్యనారాయణరెడ్డి, చింతల రాజిరెడ్డి, హనుమ సత్యనారాయణ డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీతారెడ్డి, ఆడెపు రవి,రాజిరెడ్డి,గడ్డం శ్రీనివాస్,బింద్రం రాజిరెడ్డి, సత్యం, వెంకట రెడ్డి,అలీయా, సురేష్ ఆటో యూనియన్ నాయకులు స్థానిక వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలం కొలుకులపల్లి గ్రామంలోని వైన్ షాప్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కలకొండ గ్రామానికి చెందిన మేకల గోపయ్య (23) మృతి చెందినట్లు సీఐ వేణుగోపాలరావు చెప్పారు. సోదరి వివాహ విందు వేడుకలో పాల్గొని తిరుగు ప్రయాణంలో బైక్ పై స్నేహితులతో కలిసి ఇంటికి వెళు తుండగా.అదుపు తప్పిన బైక్ స్కిడ్ అయి అతను ఎదురుగా వస్తున్న పాల వ్యాన్ కింద పడిపోయాడు. తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో మాల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బైక్ పై ప్రయాణిస్తున్న మృతుని స్నేహితుడు మహేష్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నట్లు ఆయన వివరించారు. మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


## మరణించిన కుటుంబాలకు సేవా సమితి ఆధ్వర్యంలో చేయూత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం కొట్ర గ్రామంలో ఇటీవల మరణించిన భూత్కూరి నర్సింహ, భూత్కూరి రమేష్, భూత్కూరి లింగయ్య కుటుంబ సభ్యులకు కొట్రా గ్రామ సేవాసమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు సౌజన్యంతో25కిలోల బియ్యం, 9రకాల సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భూత్కూరి మల్లేష్, కొప్పు బాలరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నిరంజన్ కొప్పు, గౌరవ అధ్యక్షులు భూత్కూరి రామస్వామి, భూత్కూరి మల్లేష్, కోశాధికారి మల్లేష్ నాయకులు భూత్కూరి వెంకటయ్య, కొప్పు బాలరాజు, కొప్పు శ్రీశైలం, కొప్పు ప్రసాద్, శ్రీశైలం, రాజేష్, శ్రీకాంత్, భూత్కూరి శ్రీనివాస్, కొప్పు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ మండల కేంద్రంలో మహా రెస్టారెంట్ ప్రారంభం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎనుముల తిరుపతి రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీ య రహదారిపై మహా రెస్టారెంట్ ను సీఎం సోదరులు ఏనుముల తిరుపతిరెడ్డి,ఎమ్మెల్యే కసిరె డ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా రిబ్బన కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హోటల్ రంగం అభివృద్ధిలో కొనసాగుతుందని రుచి, శు చి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచు యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పార్వత్ రెడ్డి కాంట్రాక్టర్ శిశుపాల్ రెడ్డి జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఎండి రషీద్, అల్లి ,పుల్లయ్య నారాయణ నాయక్ ఎర్ర శ్రీను ముదిరాజు ముదిగొండ రమేష్, జర్నలిస్టులు పురుషోత్తం రెడ్డి కర్ణాకర్ గౌడ్ నాగరాజు గౌడ్, బొమ్మిశెట్టి శ్రీనివాసులు తంబాలు గంగాధారి మల్లేష్ తోపాటు తదితరులు ఉన్నారు

# మావోయిస్టు పార్టీ అంతం అవుతుందనుకోవడం మోడీ ,అమిత్ షా భ్రమ

## ప్రజాస్వామిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న



**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):** మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమరుడు నంబాల కేశవరావు గంగన్న వీరమరణంతో మావోయిస్టు పార్టీ అంతం అవుతుంది అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , భారత హోం మంత్రి అమిత్ షా లు భావించడం వారి భ్రమ అని ప్రజాస్వానికి ఉద్యమకారుడు ఎరుకల రాజన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాయుధ గెరిల్లా మహా ఉద్యమం ఇంకా విస్తరిస్తుంది. ఇంకా బలపడుతుంది ఇది చరిత్ర చెప్పిన సత్యం. ఒక్కడే ఒకడు ఒక చారు మజుందార్ నాయకత్వంలో నక్సల్ భారీ శ్రీకాకుళం జగిత్యాల జైత్రయాత్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ గెరిల్లా జోన్స్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కొండపల్లి సీతారామయ్య పట్టుదల సిద్ధాంతాలు గేరీల్లా ఎత్తు గడలు అంటే 1980లో మధ్యభారతం ఆదివాసి ప్రాంతాలపై ప్రత్యేక దళాలను పంపించిన ఆ రోజుల్లో కొండపల్లి సీతారామయ్య సైద్ధాంతిక విధానం నాయకత్వం చాలా తక్కువ పదుల సంఖ్యలో రాష్ట్ర నాయకులు ఉండే వారని తెలిపారు – కానీ నేడు మావోయిస్టు పార్టీ చాలా బలంగా ఉందని వందలాదిమంది నంబాల కేశవరావులు వేలాది నల్ల ఆదిరెడ్డి శీలం నరేష్ లు కో అంటే కో అంటున్న పెద్దపెల్లి కోటన్నాలు పుట్లకొద్ది పులి అంజన్నలు పులి రాములు విప్లవమే జే అంటే జేజీలు కొడుతున్న రానాపురం అమరవీరుల విప్లవ నినాదాలు, శ్రీకాకుళం నుండి మధ్య భారతం విస్తరించి ఆగిపోయిన నక్సల్ భారీ విప్లవ కెరటాన్ని మళ్లీ ఆకాశమెత్తు నిలబెట్టిన నంబాల కేశవరావు రామకృష్ణ కామ్రేడ్ కిషన్ జి ఆనంద్ లు మోడీ అమిత్ షా లు అనుకున్నట్టు 2026 మావోయిస్టులు అంతం సాధ్యం కాదని స్పష్టం చేశారు.మావోయిస్టులు ఎత్తుగడలు మార్చుకుంటే 2030 భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం ఖాయం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ 20 ఏళ్ల కాలంలో దేశంలో కార్మికుల పని స్థలాల నుంచి లక్షల సంఖ్యలో బయటకు గెంటేయడం చదువుకున్న వాళ్లకు అసలే ఉద్యోగాలు లేక వేల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యావంతులు ధనిక వర్గం పిల్లలు భారతదేశంలో ఉపాధి లేఖ అమెరికా లాంటి పెట్టుబడి దేశాలలో వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన చెందారు. ఈ మధ్యకాలంలో వాళ్లను కూడా అమెరికా అగ్రరాజ్యం చేతులకు కాళ్లకు సంఖ్యలు వేసి తన్ని పంపిస్తున్న విధానం లక్షల రైతుల ఆత్మహత్యలు మధ్య భారత్ ఆదివాసి ప్రజలు కాల్చివేతలు మణిపూర్ భారత మాత బట్టలిప్పి బహిరంగ రేప్ లకు పాల్పడుతున్న మత పిచ్చివాళ్లు ఎస్సీ ప్రజలకు భద్రతే లేదు ఇవన్నీ భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి అనుకూలమైన విషయాలుగా చెప్పుకోచ్చారు భారత బూర్జోవ పార్లమెంటు రాజకీయాలలో పేద రెడ్లకు పేద బీసీలకు పేద ఎస్సీ వాళ్లకు అవకాశాలు లేవు డబ్బు ఉన్న వారిదే రాజ్యం – భారతదేశంపై ప్రపంచ సామ్రాజ్యవాదుల ఆధిపత్యం పెరిగింది దేశంలో ప్రజల సంపద అన్ని రకాల వనరులు దోపిడీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు దోపిడీకి అడ్డంగా ఉన్న మావోలు ఆదివాసులు అందుకే వారి అంతం కోసం కగార్ యుద్ధంను ప్రవేశం పెట్టించిన అమెరికా ప్రపంచ సామ్రాజ్యవాదులు దేశంలో అన్ని ప్రైవేటుపరమే భూమి నీరు విద్యా వైద్యం ప్రైవేట్ యజమాన్యం చేతిలో ఉంది దేశం రక్షణ కొరకు భారత సైన్యం కాంట్రాక్టు బేసిక్ రిక్రూట్మెంట్ జరుగుతుంది అదే అగ్ని వీర ఇంత గోరంగా భారత దేశంలో పుట్టిన పౌరుల స్థితి ఉన్నప్పుడు ప్రజలు విప్లవం చేయక తప్పదు మిగిలింది ఒకటే బానిసగా జీవిస్తావా ? ఎదిరించి విప్లవం తీసుకొచ్చుకుంటావా తెలుసుకో భారతీయుడు, నిజాన్ని తెలుసుకో లేకపోతే చరిత్ర ఎప్పుడు అర్థం కాదు మావోయిస్టుల పోరాటం వాళ్ల కోసం కాదు ఆదివాసుల కోసం కాదు మన అందరి జీవిత అవసరం కోసం అని సామాజిక న్యాయం కోసం అని నువ్వు ఎప్పుడు గ్రహిస్తావో అప్పుడే నువ్వు మనిషివి అనేది లెక్క ప్రారంభం అవుతుంది అని పేర్కొన్నారు

## సీనియర్ జర్నలిస్టు మునీర్ మరణం కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటు

సంతాపం వ్యక్తం చేసిన



సిపిఐ, ఏఐటియుసి నాయకులు.

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ కారుడు మునీర్ మరణం పట్ల సిపిఐ, ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి, ఆరెల్లి పోషం, గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కె.కనకరాజ్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ లు ఒక సంయుక్త ప్రకటన లో సంతాపం వ్యక్తం చేశారు. వామ పక్ష భావజాలం కల్గిన మునీర్ కోల్ బెల్ట్ ప్రాంత ప్రజల, కార్మికుల సమస్యల పై, దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పై నిరంతరం విశ్లేషణ చేస్తూ వివిధ పత్రికల్లో వ్యాసాలు రాస్తూ మెప్పు పొందారని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలపై ఎన్నో సార్లు తన కలం ద్వారా వెలుగులోకి తెచ్చిన ప్రముఖ పాత్రికేయుడని వారు కొనియాడారు. మునీర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ లో శనివారం రాత్రి

## ఖని లో ఘనంగా జరిగిన ఇప్టా 83వ వార్షికోత్సవాలు.

కళాభవన్ కు జాకబ్ పేరు పెట్టాలని డిమాండ్.



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 83వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రోజున గోదావరిఖని భాస్కర రావు భవన్లో ఇప్టా జాతీయ నాయకులు కె.స్వామి పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో ప్రజలు, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యల పై తమ ఆట పాటలతో చైతన్యం తీసుకువచ్చారని ఆయన అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ మాట్లాడుతూ ఖని లో నిర్మిస్తున్న కళాభవన్ కు ఇప్టా జాతీయ నాయకులు అమరజీవి కామ్రేడ్ జాకబ్ పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్టా జాతీయ నాయకులు కే.స్వామి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలు పాలక ప్రభుత్వాలు చేస్తున్న దురాగతాలను కళల ద్వారా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. బలరాజ్ సహాని, ఏ.కె.హంగల్, కైఫి అజ్మి, సుద్దాల హనుమంతు, గరికపాటి రాజారావు ల స్ఫూర్తితో ఆంధ్ర దేశం లో కూడా ఇప్టా కు అనుబంధం గా ప్రజానాట్యమండలి ఏర్పడి ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరు చేస్తుందని ఆయన వివరించారు. ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎజ్జ రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి వై.లెనిన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మడికొండ ఓదేమ్మ, తొడుపునూరి రమేశ్ కుమార్, మార్కపూరి సూర్య, అబ్దుల్ ఘని, కళాకారులు జూల మోహన్, నూకల మొండి, తదితరులు పాల్గొన్నారు

# సహారా ఇండియా బాధితుల సంఘం సమావేశం



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 25** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని,మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన సహారా ఇండియా బాధితుల సంఘం సమావేశమై,పేర్కొనబడిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించనైనది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సహారా బాధితుల సంఘం సభ్యుడు చిలుక సంజీవ్ మాట్లాడుతూ సహారా డబ్బులు విషయంపై మందమర్రి ఏజెంట్ డి. శ్రీనివాసరావు,మేనేజర్ ఎస్.టి.రావు ను నిలదీయగా గత ఐదు నెలల క్రితం లీగల్ నోటీసులు జారీ చేశారు.అంటే అడిగితే న్యాయానికి సంకెళ్లు వేస్తారా మీరు?? ఇది ఎక్కడి న్యాయం?? చట్టానికి కళ్ళు ఉన్నాయని నిరూపిస్తాం.వందమంది దోషులు తప్పించుకున్నా పరవాలేదు గాని,ఒక నిర్దోషికి మాత్రం శిక్ష పడకూడదు భారతీయ శిక్ష స్మృతి ప్రకారం అని పేర్కొన్నారు. ఈ విషయం పై త్వరలో..జిల్లా కలెక్టర్, రామగుండం సి.పి పోలీస్ కమిషనర్,స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి ఎం.పీ గడ్డం వంశీకృష్ణకి వినతి పత్రం అందజేసి, అనంతరం ధర్నాలు, రాస్తారోకలు.. గ్రామాల నుండి మండలాల వరకు,మండలం నుంచి జిల్లా వరకు..జిల్లా నుంచి రాష్ట్రం వరకు పోరాడి,మా డబ్బులు మాకు తెచ్చుకునే దిశగా..ఎంత దూరమైనా వెళ్తామని పేర్కొన్నారు. అలాగేసింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జల్లి వెంకటయ్య మాట్లాడుతూ... సహారా ఇండియా సంస్థలో కాలపరిమితి పూర్తి అయిన ఖాతాదారులకు వెంటనే సహారా సంస్థ డబ్బులు చెల్లించాలి.అలాగే బెల్లంపల్లి మంచిర్యాల నస్పూర్ కాలనీలో ఉన్నటువంటి సహారా ఇండియా మేనేజర్లకు బాధితుల డిపాజిట్లు వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని వినతి పత్రాలు ఇవ్వడానికి తీర్మానం చేయనైనది.సంవత్సరాల తరబడి సహారా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ..డిపాజిట్లు చెల్లించకపోవడం వలన వృద్ధులు, వితంతువులు, సీనియర్ సిటిజన్లు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు,మరియు ఇతరులు చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయంపై కూడా..పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి, అదేవిధంగా బెల్లంపల్లి, చెన్నూరు,మంచిర్యాల శాసనసభ్యులకు కూడా సహారా బాధితుల పక్షాన వినతి పత్రాలు సమర్పించి, బాధితులను ఆదుకునే విధంగా కృషి చేయాలని కోరుతూ.. తీర్మానించడమైనది.ఇట్టి కార్యక్రమంలో మంచిర్యా ల జిల్లా సహారా బాధితుల సంఘం సభ్యుడు చిలుక సంజీవ్, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య,డి.రాజమౌళి నస్పూర్,డి. కొమురయ్య గంగారం వెంబడి రాజేందర్ బెల్లంపల్లి,బొల్లు రాంబాబు మందమర్రి, దండు మల్లయ్య, యాదన్న,రాజమల్లు, సదానందం,నోముల వెంకన్న సత్యనారాయణ, అజారుద్దీన్,ఓదేలు తదితరులు మహిళా సహారా బాధితులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పనులపై సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్లో ఆదివారం నాడు సింగరేణి సంస్థ అధికారులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అభివృద్ధి పనుల విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోదావరిఖని పట్టణ చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, ఇంటర్నల్ రోడ్లు, తాగునీటి కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ వాటర్ నిర్మాణ పనులు, జనగామ, బస్టాండ్ తదితర ప్రాంతాలలో రోడ్లు, లైటింగ్స్ విషయమై అధికారులతో ప్రస్తావించారు. అంతేకాకుండా మురుగు నీటిని శుభ్రం చేసే ఎస్టిపి ల నిర్మాణం విషయంలో పురోగతిపై చర్చించారు. గ్రామాల అభివృద్ధి, ప్రధాన రోడ్ల నిర్మాణపు పనుల గురించి ప్రస్తావించారు. అదేవిధంగా ముస్లింలకు సంబంధించిన కబ్రిస్తాన్ నిర్మాణ పనుల గురించి చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ జీఎం లలిత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్యం శిబిరం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** స్థానిక ఎన్టిపిసి నాలుగో డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షుడు బొడిగ భరత్ గౌడ్ టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ కే ప్రవీణ్ కుమార్ ప్రారంభించి మాటాడారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కిడ్నీ, గుండె సమస్యలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదన్నారు.రక్తపోటు,మధుమేహం నియంత్రణలో ఉంచుకోవడానికి సాధ్యం అవుతుందని తెలిపారు. మూడువందలమందికి పైగా వైద్య పరీక్షలను చేయించుకున్నారు. డాక్టర్లు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానికులు , ఇతర ప్రాంతాల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భరత్ ఫౌండేషన్ సభ్యులు కూర మహేశ్వరరెడ్డి, బత్తుల సమ్మయ్య, సురేష్, సంపెల్లి సంపత్ రావు, రామ్మోహన్, జనగామ లింగయ్య, గొట్టే నాగరాజు, మారేపల్లి మారుతి, బక్కారెడ్డి,బాలరాజు గౌడ్ కిషన్ రావు, బండారి శ్రీనివాస్, బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖనిలోని గాంధీ నగర్ లోని గీతాంజలి హై స్కూల్ 2000-2001 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు స్థానిక శ్రీనగర్ కాలని లోని సాయిలీల బ్యాంక్ ఎట్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 25 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో ఉద్యోగాలు,వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్లో ఆదివారం నాడు సింగరేణి సంస్థ అధికారులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అభివృద్ధి పనుల విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోదావరిఖని పట్టణ చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, ఇంటర్నల్ రోడ్లు, తాగునీటి కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ వాటర్ నిర్మాణ పనులు, జనగామ, బస్టాండ్ తదితర ప్రాంతాలలో రోడ్లు, లైటింగ్స్ విషయమై అధికారులతో ప్రస్తావించారు. అంతేకాకుండా మురుగు నీటిని శుభ్రం చేసే ఎస్టిపి ల నిర్మాణం విషయంలో పురోగతిపై చర్చించారు. గ్రామాల అభివృద్ధి, ప్రధాన రోడ్ల నిర్మాణపు పనుల గురించి ప్రస్తావించారు. అదేవిధంగా ముస్లింలకు సంబంధించిన కబ్రిస్తాన్ నిర్మాణ పనుల గురించి చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ జీఎం లలిత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఉస్మానియా అభివృద్ధికి సహకరించడం సింగరేణి కే గర్వకారణం

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 25**

తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం:సీఎండీ ఎన్.బలరామ్



సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీ ఈ భవంతిని ఉస్మానియా వీసీ కుమార్ మొలుగారంతో కలిసి, ప్రారంభించిన సీ.ఎం.డీ సింగరేణి భవన్,మే 25,2025 వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో.. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఆధునికీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా,సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో. విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు.ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ లో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్ ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొలుగారం తో కలిసి ప్రారంభించారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరఫున అధ్యాపకులను కేటాయించిందని ప్రొఫెసర్ ఛైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు.ఇవే కాకుండా పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొగులారం మాట్లాడుతూ...13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని, ఉస్మానియా యూనివర్సిటీకి సింగరేణి అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ బోధన తిరిగి ప్రారంభించేందుకు కూడా పూర్తి సహకారం అందించిందని కొనియాడారు.ఇకపై కూడా సింగరేణి తన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్ రెడ్డి,ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ డి.రామకృష్ణ, సింగరేణి అధికారులు శ్రీ ఎన్.భాస్కర్, జి.రమేశ్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి

**సిపిఐ (ఎంఎల్), న్యూ డెమోక్రసీ**
**రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం. శ్రీనివాస్**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం),:** పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, ఆపరేషన్ సింధూర్ లో దాగి ఉన్న నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల హత్యలపై సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నెలలో కాశ్మీర్ లోయలో ఉగ్ర దాడి జరిగిందని , దాడి చేసిన వారిని ఇప్పటికి వరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పట్టుకోలేదని ఆపరేషన్ సింధూర్ లో యుద్ధం అర్ధాంతరంగా ముగింపును అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రకటించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అమెరికా సామ్రాజ్యవాద అధినేతకు అధికారం ఎవరిచ్చారని, ప్రపంచంలో అతి పెద్ద దేశమైన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పార్లమెంటులో కానీ, దేశములోని విపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి కానీ, చర్చించకుండా నేరుగా యుద్ధ విరమణ ప్రకటన ట్రంపు చేయడం, నరేంద్ర మోడీ మౌనవ్రతం పాటించడం పరిశీలిస్తే, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు లొంగిపోయి మోకరిల్లినట్లుగా ఉందని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రజల దేశభక్తి కి పరీక్ష పెట్టిన, నరేంద్ర మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానంపై అనేక అనుమానాలు ఏర్పడుతున్నాయని అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ సరిహద్దుకు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గాం యాత్రికులపై టెర్రరిస్టులు అతికిరాతంగా దాడి చేసి హత్య చేసి, మాయం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. పటిష్టమైన నిఘా విభాగం, సైన్యం కలిగి యున్న ఎందుకు ఇలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు.దేశంలో ప్రజలు శాంతిగా ఉండాలంటే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించబడాలనీ. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి, ప్రజల నిరసనను భరించలేక పోతుందని, వారి పక్షాన గొంతెత్తి న వారిని రకరకాల ముద్ర వేసి హత్య చేస్తుందని ఆయన అన్నారు.

**ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు**
**ఐ కృష్ణ. మాట్లాడుతూ**

ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్ట వద్ద ఏకపక్ష దాడులు చేసి, ఆదివాసులను, మావోయిస్టులను చంపుతున్నారని ఆరోపించారు. అడవిలో ఉన్న ఖనిజ, ప్రకృతి సంపదను కార్పొరేట్ అధిపతులకు అప్పజెప్పె రహస్య ఒప్పందంలో భాగంగా, ఆదివాసులను భయభ్రాంతులకు మోడీ సర్కార్ గురి చేస్తుందని దుయ్యపట్టారు. నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానాలు నల్ల డబ్బు వెలికి తీసి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జామా, ప్రతి ఏటా రెండు కోట్ల కొలువులు, ఉపాధి భద్రత, రైతుల ఆదాయం రెట్టింపు, భేటీ పడావో బచావో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ,సుస్థిర పాలన లాంటి హామీలను అమలు చేయకుండా, ప్రజలు ప్రశ్నిస్తారని, ప్రజల ఆలోచనను వక్ర మార్గం పట్టించే కుట్ర చేస్తున్నారని అన్నారు. సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏ వెంకన్న, చిలుక శంకర్, ఈ రామకృష్ణ ,ఐ రాజేశం, మెరుగు చంద్రయ్య, రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లయ్య, జీ మల్లేశం,డి బుచ్చమ్మ కొల్లూరి మల్లేష్, బి బుచ్చయ్య ఎం దుర్గయ్య,పుట్ట స్వామి,ఎడ్ల రవికుమార్, బి కొమరయ్య, చింతల శేఖర్ ఎస్ ప్రసాద్ బండ పద్మ, పి లక్ష్మి, విజయలక్ష్మి.తదితరుల తో పాటు 200 మంది పాల్గొన్నారు. సభలో అరుణోదయ కళాకారులు పాడిన పాటలు సభ ను ఉత్తేజపరిచాయి.

# బి సి మేలు కోలుపు రథ యాత్ర

## 42% రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలి.

## – బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు కమాన్ పూర్ కేంద్రానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినదించారు,పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా ర్యాలీ నిర్వహించారు, పూలే, అంబేద్కర్, కొండ లక్ష్మణ్ బాపూజీ, అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.

ఈ యాత్రకు స్థానిక బీసీ నాయకులు తదితరులు స్వాగతం పలుకగా అనిల్ గౌడ్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకుపోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహనీయుల కమిటీ అధ్యక్షులు తగరం శంకర్ లాల్ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష్యుడు నల్లవెల్లి శంకర్ నాయకులు బొమ్మగాని అనిల్ గౌడ్,గుర్రం లక్ష్మి మల్లు,మేకల సంపత్ యాదవ్,నీలం శ్రీనివాస్,పోలిదాసరి సాయి కుమార్ ,పొన్నం నవీన్,తోట రాజ్ కుమార్,సాన సురేష్ ,మానుక ఓదెలు,గుంజపడుగు సంతోష్ కుమార్ తో పాటు స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మునీర్ మరణం తెలంగాణకు తీరని లోటు

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 25** సింగరేణి సీ.ఎండీ ఎన్. బలరామ్ సింగరేణి భవన్,మే 25,2025 సింగరేణి మాజీ ఉద్యోగి,సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ ఉద్యమ సమయంలో.. సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్ గా,పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన, మునీర్ మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.మునీర్ పాత్రికేయుడి గా పనిచేస్తూ..కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని,చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ..ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఉస్మానియా అభివృద్ధికి సహకరించడం సింగరేణి కే గర్వకారణం

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 25** తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం:సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీ ఈ భవంతిని ఉస్మానియా వీసీ కుమార్ మొలుగారంతో కలిసి, ప్రారంభించిన సీ.ఎం.డీ సింగరేణి భవన్,మే 25,2025 వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో.. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఆధునికీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా,సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో..విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు.ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ లో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్ ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొలుగారం తో కలిసి ప్రారంభించారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని,అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరఫున అధ్యాపకులను కేటాయించిందని,ప్రొఫెసర్ ఛైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు.ఇవే కాకుండా పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొగులారం మాట్లాడుతూ...13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని, ఉస్మానియా యూనివర్సిటీకి సింగరేణి అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ బోధన తిరిగి ప్రారంభించేందుకు కూడా పూర్తి సహకారం అందించిందని కొనియాడారు.ఇకపై కూడా సింగరేణి తన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్ రెడ్డి,ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ డి.రామకృష్ణ, సింగరేణి అధికారులు శ్రీ ఎన్.భాస్కర్, జి.రమేశ్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మునీర్ పాషా పార్థివదేహానికి



## నివాళులు

**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మే 25** మంచిర్యాల మంచిర్యాలలో సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ ఉద్యమకారుడు మునీర్ పాషా,హఠాత్ మరణించిన సంగతి తెలిసి,పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ ఆయన నివాసానికి వెళ్లి, పార్థివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో.. పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**ఈ సందర్భంగా..ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ...**

మునీర్ తో మా కుటుంబానికి చాలా రోజులుగా అనుబంధం ఉంది.చిన్నప్పటినుంచే మేము ఆయనను ప్రేమగా మునీర్ బాయ్ అని పిలిచేవాళ్లం. ఆయన మా ఇంటికి వచ్చేవారు మాతో ఆప్యాయంగా ముచ్చటించేవారు. ఆయన మృతి నాకు వ్యక్తిగతంగా ఎంతో బాధ కలిగించింది,అని భావోద్వేగంగా స్పందించారు.పత్రికా రంగంలో ఆయన చూపిన నిబద్ధత,తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్న ఎంపీ వంశీ, మునీర్ పాషా సేవలు ఈ తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన



## ఎమ్మెల్యే మెగా రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణం 13వ వార్డుకు చెందిన శ్రీహరి గత కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం వారి నివాసానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన చికిత్స తీసుకోవాలని అందుకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే బాధితుడికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్

సోమవారం 26 మే 2025
అగ్నిధార

# సోషియల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు,వ్యక్తిగత దూషణలు కట్టడి చేయండి

## బి.ఆర్.ఎస్ నాయకులు అక్రమ అరెస్టులు,బూటకపు కేసులు ఎత్తివేయాలి

## చట్టాలపై పోలీస్ వ్యవస్థపై అపారమైన విశ్వాసం,నమ్మకం ఉంది

## జిల్లా ఎస్.పి ని కలసి

**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా :** జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ని వారి కార్యాలయంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్లు నాయకులు ,కార్యకర్తలతో కలసి తమ కార్యకర్తలపై జరుగుతున్న అక్రమఅరెస్టులు,బెదిరింపులు,అక్రమ కేసుల గూర్చి వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు పోలీస్ అధికారులు అత్యుత్సాహంతో మా కార్యకర్తలను వేధిస్తున్నారని వారి దృష్టికి తీసుకొచ్చారు. 10ఏండ్లు అధికారంలో ఉన్నా ఏనాడు ప్రతిపక్ష నాయకులపై కక్ష్యసాధింపు చర్యలు కు పాల్పడలేదని అధికారంలోకి వచ్చి 18నెలలు గడవకముందే అధికార పార్టీ నాయకులు అక్రమ అరెస్టులు,బూటకపు కేసులు పెట్టీ మా పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారు అని వ్యక్తిగతంగా నన్ను కూడా విమర్శిస్తూ కలుషిత వాతావరణం కల్పిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్ నందిమల్ల. అశోక్ విజయ్ కుమార్,గంధం. పరంజ్యోతి మాణిక్యం రఘుపతి రెడ్డి,వేణుయాదవ్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం, ప్రేమ్ నాథ్ రెడ్డి, మాధవ రెడ్డి,జోహెబ్ హుస్సేన్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, చిట్యాల.రాము పి.సురేష్, మిద్దె గొల్ల. కొండన్న, ముద్దు సార్, అలీం, జీవి ప్రశాంత్, వెంకట్ సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలంలో నేడు మధ్యాహ్నం 2:00 గంటలకు) రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీలో బహిరంగ సభలో పాల్గొననున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోపూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అనంతరం కొత్తగా (08) 33.11 కె వి సబ్ స్టేషన్లకు శంకుస్థాపన రానుచేయనున్నారు అని, వారితోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ డాక్టర్ మల్లు రవి ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, రంగారెడ్డి జిల్లా డి సి సి అధ్యక్షులు నర్సింహ్మ రెడ్డి పాల్గొననున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.కావున నియోజకవర్గంలోని మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,పత్రికా ప్రతినిధులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పకడ్బందీగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

**ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు**

**ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎర్ర అంజయ్య**




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని పలు ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? లేదా?అని ఆయన పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా హాలులోకి అనుమతించ కూడదన్నారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం గణితం,జువాలజీ,హిస్టరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డి ఐ ఈ ఓ ఎర్ర అంజయ్య తెలిపారు.మొదటి సంవత్సరంలో 1617 మంది విద్యార్థులకు గాను 1508 మంది విద్యార్థులు హాజరయ్యారని 109 మంది గైర్హాజరయ్యారన్నారు.ద్వితీయ సంవత్సరంలో 940మంది విద్యార్థులకు గాను 907మంది విద్యార్థులు హాజరయ్యారని 33 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

# ప్రతి గడపకు ప్రజా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కే టీ ఆర్,హరీష్ రావు అర్ధంపర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారని,కేటీఆర్ హరీష్ రావు గ్రామాలలో తిరిగితే ఊరికించి కొడతారని హెచ్చరించారు. కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం ఆకుతోట పల్లి గ్రామంలో జై భీం, జై బాపు, జై సంవిధన్ కార్యక్రమం లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గడప గడప కీ తిరిగి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నయా లేదా అని ప్రజలను కలిసి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి గడప గడప కీ వెళ్లి ప్రజలను ప్రత్యేక్షంగా ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,రైతు రుణ మాఫీ,సన్న బియ్యం,గృహ జ్యోతి ద్వారా 200యూనిట్ కరెంట్ ఫ్రీ,500 రూ సీలిండర్ వంటి వంటి పథకాలు అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు అన్ని అందుతున్నా యని మేము సీఎం రేవంత్ రెడ్డి పాలన లో సంతోషంగా ఉన్నామని తెలియజేశారు.గత ప్రభుత్వ పథకాలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500 లకే సిలిండర్ అందజేస్తోంది.. ఎన్నికల ప్రణాళికలకు అమలు చేస్తున్నాం.దేశంలో రుణ మాఫీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు.రుణ మాఫీ చేయలేక బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసింది.రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది.సన్నరకాలకు రూ.500బోనస్ అందిస్తున్నాం. నిరుపేదలందరి కడుపు నింపాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.గత 10సం రాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఇవ్వని రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ నూరుశాతం అర్హతకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డులను జారి చేస్తోంది.అన్ని రాజకీయ పార్టీల సమన్వయంతో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించారు.



# ఆటోఆకలి కేకలు మహాసభ

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిరసన కార్యక్రమం గురించి ఈరోజు కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద, లిఆటో ఆకలి కేకలు పోస్టర్ ఆవిష్కరణ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మట్ట నరసయ్య మరియు మండల అధ్యక్షులు కందుల నర్సింగం, మండల అధ్యక్షులు సదానందం,జంగపెల్లి తిరుపతి, రెడ్డి శేఖర్, కాస రవి,సుంచు శ్రీనివాస్, బొంపల్లి ఓదెలు, దీకొండ రమేష్, నీర్ల స్వామి, ఆడెపు సారయ్య, మోకెదు అఫ్జల్,తదితరులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు...

# మల్లన్న పట్నం - ఒగ్గు కథ

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మల్లన్న పట్నం – మల్లన్న ఒగ్గు కథ పై యువకులకు అవగాహన కల్పించారు. మల్లన్న పట్నం ఎలా వేయడం.. మల్లన్న ఒగ్గు కథ ఎలా చెప్పాలి, డోలు, జగ్గు, తాళాలు ఎలా వాయించాలి అనే వాటిపై ఒగ్గు కళాబృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీడియో చిత్రీకరణ చేశారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా యువతరానికి పట్నాలు వెయడం, ఒగ్గు కథ చెప్పడం, డోలు, జగ్గు, తాళాలు వాయించడం పై అవగాహన కల్పించినట్లు కార్యక్రమం నిర్వాహకులు తెలియజేశారు. ఒగ్గు బీర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుంట సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలాబోయిన చిన్న తిరుపతి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ శేవ్వ శంకరయ్య, పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ ఎలాబోయిన కుమార్, ఒగ్గు కళాకారులు ఎలాబోయిన కొమురయ్య, ఎలబోయిన పెద్ద రాములు, ఎలాబోయిన చిన్న రాములు, ఎలాబోయిన రమేష్, ఎలాబోయిన మల్లయ్య, ఎలాబోయిన మనోహర్, ఎలాబోయిన రామ్మూర్తి, ఎలాబోయిన లక్ష్మణ్, ఎలాబోయిన నగేష్, నరేష్, సురేష్, రాహుల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టుదాం

**మాదకద్రవ్యాల మత్తులో నాశనమవుతున్న దేశ యువత**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రజా ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపిందని అన్నారు.సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల (గంజాయి ,కొకైన్) నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించడానికి, యువతను చైతన్యపరిచేందుకు బ్రహ్మకుమారి సంస్థ వాళ్లు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.

**చిన్నారెడ్డి మాట్లాడుతూ**

తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్లే యువత మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు మద్యని ఆదాయ మార్గంగా చూస్తుండడంతో దాని వినియోగం అడ్డు అడుపు లేకుండా పెరిగిపోయిందని అన్నారు.మద్యానికి బానిసలైన ఎంతోమంది తీవ్ర అనారోగ్యాల పాలై మరణించడంతో కుటుంబాలు రోడ్డున పడి నాశనం అవుతున్నాయని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విచ్చలవిడిగా వైన్ షాపులు ఓపెన్ చేయించి ప్రజలను మద్యానికి బానిసలుగా చేశారని మండిపడ్డారు.గతంలో ముఖ్య పట్టణాలలో మాదకద్రవ్యాలు లభించేవి కానీ కాలక్రమమైన గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి గ్రామీణ యువత చెడు మార్గంలో నడవడానికికారణమవుతున్నాయని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడిన వ్యక్తులు మాదకద్రవ్యాలు సంపాదించుకోవడానికి నేరాలు, దొంగతనాలు ఎంతటి ఆకృత్యాలకు కూడా వెనుకడుగు వెయ్యరని ఈ విధంగా నేరస్తుల సంఖ్య పెరుగుతుందని అన్నారు.మాదకద్రవ్యాలు మానవ శరీరాన్ని మిక్కిలి హాని కలిగించే మత్తుపదార్థాలు అన్నారు.బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాల్సిన యువకులు తెలియని ఆనందం కోసం గంజాయికి బానిసలవ్వడంతో దేశ భవిష్యత్ నాశనమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపారని అందుకు రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరా ఎక్కడికి అక్కడే అరికడుతున్నారని అన్నారు.మత్తు కోసం వ్యసనాల బారిన పడిన యువకులను ఆసరాగా చేసుకొని కొందరు వ్యక్తులు సరఫరా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. సమాజ బాగు కోసం పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు. డ్రగ్స్ విక్రయాలు, దందాలు నిర్వహించే వారిపై, ప్రకటనలతో తప్పుదోవ పట్టించేవారిపై ఎవరైనా ఫిర్యాదు చేసే విధంగా ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 6969 ఏర్పాటు చేసింది అని అన్నారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన రావడానికి పాఠ్యపుస్తకాలలో, పాఠశాలలో ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు బోధించాలని అన్నారు ప్రజా ప్రభుత్వం తీసుకున్న మాదకద్రవ్యాల నివారణకు ప్రజలందరూ సహకరించి డ్రగ్స్ భూతాని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల నివారణకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. బ్రహ్మ కుమారి సంస్థ వాళ్లు చిన్నారెడ్డి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షులు నందిమల్ల యాదన్న, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ మియా, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్తర్ ,జానంపేట నాగరాజు, కోళ్ల వెంకటేష్ ,వెంకటన్న, జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎత్తం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి నూతన గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,మాజీ జడ్పీటీసీ సభ్యులు అశోక్ రెడ్డి, మహ్మద్ యూసుబాబా, శ్రీపతి రాజు, వినయ్ ,తదితరులు పాల్గొన్నారు.